
**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములో
మొదటి సలహాదారులు



# కుటుంబము మరియు స్నేహితులు శాశ్వతంగా

మీరెక్కడ నివసిస్తున్నప్పటికిని, యేసు క్రీస్తు యొక్క పునఃస్థాపించబడిన సువార్తను జీవించుటలో మీరు కనుగొన్న గొప్ప సంతోషము కొరకు అన్వేషించు స్నేహితులను మీరు కలిగియున్నారు. వారు మాటలలో ఆ సంతోషమును వర్ణించలేకపోవచ్చు, కాని మీ జీవితములో దానిని వారు చూసినప్పుడు వారు దానిని గుర్తిస్తారు. ప్రత్యేకంగా వారి వలె మీరు శ్రమలను ఎదుర్కొనుట వారు చూచినప్పుడు, ఆ సంతోషము యొక్క ఆధారమును నేర్చుకొనుటకు వారు ఆతృత కలిగియుంటారు.

దేవుని ఆజ్ఞలను పాటించినప్పుడు మీరు సంతోషమును అనుభవించారు (మోషైయ 2:41 చూడుము). ఇతరులచే చూడబడుటకు మీరు ప్రభువు ఆజ్ఞలను నమ్మకముగా గైకొనరు, కాని మీ సంతోషమును గమనించువారు పునఃస్థాపించబడిన సువార్త యొక్క మంచి వార్తలను వినుటకు ప్రభువు చేత సిద్ధపరచబడియున్నారు.

మీకివ్వబడిన దీవెనలు మీకు బాధ్యతలను మరియు అద్భుతమైన అవకాశములను కల్పించాయి. యేసు క్రీస్తు యొక్క నిబంధన శిష్యునిగా, ఇతరులు, ప్రత్యేకంగా మీ స్నేహితులు మరియు మీ కుటుంబ సభ్యులు అధిక సంతోషమును కనుగొనుటకు అవకాశమిచ్చుటకు మీరు బాధ్యత కలిగియున్నారు.

ప్రభువు మీ అవకాశమును చూసారు మరియు ఈ ఆజ్ఞతో మీ బాధ్యతను వివరించారు: "హెచ్చరించబడిన ప్రతీ మనుష్యుడు తన పొరుగువానిని హెచ్చరించుటకు తగియున్నాడు" (సి మరియు ని 88:81).

యేసు క్రీస్తు యొక్క సువార్తను మీరు అంగీకరించి, జీవించినప్పుడు, మీ హృదయములో సంభవించు మార్పు ద్వారా ఆ ఆజ్ఞను గైకొనుట సులభమగునట్లు ప్రభువు చేయును. ఫలితంగా, ఇతరుల కొరకు మీ ప్రేమ అదేవిధంగా మీరు అనుభవించిన సంతోషమునే కలిగియుండాలన్న మీ కోరిక ఎక్కువవుతుంది.

ఆ మార్పుకు ఒక ఉదాహరణ ప్రభువు యొక్క మిషనరీ కార్యములో సహాయపడు అవకాశమును మీరు ఎలా స్వాగతిస్తారో అనునది. తెలిసినవారిని పరిచయం చెయ్యమని పూర్తికాల మిషనరీలు చేయు విన్నపమునకు నిజముగా పరివర్తన చెందిన వారి నుండి మంచి స్పందనను ఆశించవచ్చని వారు త్వరలో తెలుసుకుంటారు. పరివర్తన చెందిన వ్యక్తి తన సంతోషమును పంచుకొనుటకు స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల కొరకు ఆపేక్షించును.

మీ వార్డు మిషను నాయకుడు లేక మిషనరీలు బోధించుటకు ఎవరివైన పేర్ల కొరకు అడిగినప్పుడు, అది మీకు గొప్ప ప్రశంస. ఆ స్నేహితులు మీ సంతోషమును చూసారు, కాబట్టి, ఆ స్నేహితులు సువార్తను వినుటకు అంగీకరించుటకు ఎన్నుకొనుటకు సిద్ధపడియున్నారని వారు ఎరుగుదురు. రాజ్యములోనికి వారు వచ్చినప్పుడు వారికి అవసరమైన స్నేహితులు మీరని వారు నమ్మకమును కలిగియుంటారు.

వారిని కలుసుకొనుటకు మిషనరీలను ఆహ్వానించుట ద్వారా మీరు స్నేహితులను కోల్పోతారని మీరు భయపడనవసరములేదు. మిషనరీలను తిరస్కరించిన

స్నేహితులు నాకున్నారు కాని నాకు చాలా ప్రశస్తమైనదని వారు ఎరిగిన దానిని నేను వారికి ఇచ్చినందుకు అనేక సంవత్సరాలుగా నాకు కృతజ్ఞతను తెలిపారు. సువార్తను ఇచ్చుట ద్వారా మీరు శాశ్వతమైన స్నేహితులను చేయగలరు, అది మీ సంతోషమును తెచ్చుటను వారు చూసారు. సంతోషము యొక్క ప్రణాళికను అనుసరించుటకు ఎన్నుకొనుటకు ఒక స్నేహితురాలిని మరియు ప్రత్యేకంగా ఒక కుటుంబ సభ్యుడిని ఆహ్వానించు అవకాశమును ఎన్నడూ కోల్పోకుము.

సంఘము యొక్క దేవాలయములలో కంటే ఆ ఆహ్వానము కొరకు గొప్ప అవకాశము ఏదీ లేదు. అక్కడ జీవితములో వాటిని పొందని మన పూర్వీకులకు రక్షణ విధులను ప్రభువు ఇచ్చుచున్నారు. వారు మీవైపు ప్రేమ మరియు నిరీక్షణతో చూచుచున్నారు. ఆయన రాజ్యములోనికి వచ్చు అవకాశమును వారు కలిగియున్నారని ప్రభువు వాగ్దానము చేసారు (సి మరియు ని 137:7–8 చూడుము), మరియు మీ హృదయములో వారి కొరకు ప్రేమను ఆయన నాటియున్నారు.

మిషనరీలు కలుసుకొనుటకు జనుల పేర్లను మీరు ఇచ్చినప్పుడు మీకు కలిగినట్లుగా, మీలో అనేకులు ఇతరులకు దేవాలయ విధులను ఇచ్చుటలో సంతోషమును అనుభవించియున్నారు. మీ పూర్వీకుల కొరకు విధులను నెరవేర్చు గొప్ప సంతోషమును మీరు అనుభూతిచెందియున్నారు. ప్రతినిధిగల దేవాలయ విధుల ద్వారా మన పూర్వీకులకు ఆ దీవెనకు మార్గమును మనము ఇచ్చిన యెడల మాత్రమే మన నిత్య సంతోషము సాధ్యమగునని ప్రవక్త జోసెఫ్ స్మిత్‌కు బయల్పరచబడింది (సి మరియు ని 128:18 చూడుము).

క్రిస్మస్ సమయము మన హృదయాలను రక్షకునివైపు మరియు ఆయన సువార్త మనకు తెచ్చిన సంతోషమునకు త్రిప్పును. ఇతరులకు ఆ సంతోషమును మనము ఇచ్చినప్పుడు ఆయనకు మన కృతజ్ఞతను చూపుచున్నాము. మనము మిషనరీలకు పేర్లను ఇచ్చినప్పుడు మరియు దేవాలయమునకు మన పూర్వీకుల పేర్లను మనము తీసుకొనివెళ్ళినప్పుడు కృతజ్ఞత సంతోషముగా మారును. మన కృతజ్ఞత యొక్క ఆ నిదర్శన శాశ్వతంగా సహించు స్నేహితులను మరియు కుటుంబాలను చేయగలదు.

### ఈ సందేశము నుండి బోధించుట

ఇతరులతో సువార్తను పంచుకొనుట ద్వారా రక్షకుని కొరకు మన కృతజ్ఞతను మనము చూపగలమని అధ్యక్షులు ఐరింగ్ వివరించారు. సువార్త యొక్క వరము వారి జీవితాలను ఎలా దీవించిందో మీరు బోధించువారితో మీరు చర్చించవచ్చును. సువార్త యొక్క వరమును వారు పంచుకోవాలని కోరు వారిని ప్రార్థనాపూర్వకంగా గుర్తించుటకు వారిని ఆహ్వానించుటకు మరియు వారేవిధంగా అలా చేస్తారో ఆలోచించుము.

యువత

## మీ సాక్ష్యమునము పంచుకొనుము

ఈ క్రిస్మస్ ఒక స్నేహితురాలు లేక పొరుగువారికి మీ సాక్ష్యము లోపల వ్రాయబడిన మోర్మన్ యొక్క గ్రంథ ప్రతిని ఇచ్చుట ద్వారా మీరు సువార్త యొక్క వరమును పంచుకొనగలరు. అది సిద్ధపరచుటకు ఈ క్రింది మెట్లను అనుసరించుము:

1. ఒక కాగితముపై, సుమారు $4^1/_2$ x $6^1/_2$ అంగుళాల దీర్ఘ చతురస్రమును కొలువుము ($11^1/_2$ x $16^1/_2$ సెం మీ) మరియు దానిని కత్తిరించుటకు పెద్దవారొకరిని మీకు సహాయపడనిమ్ము.
2. పేజీపైన మీ చిత్రము—బొమ్మ లేక ఛాయాచిత్రము—చేర్చుము.
3. మీ చిత్రము క్రింద మీ సాక్ష్యమును వ్రాయుము.
4. మోర్మన్ యొక్క గ్రంథము యొక్క కవరు లోపల కాగితమును అతికించుటకు పెద్దవారొకరిని మీకు సహాయపడనిమ్ము.

యువత

## మోర్మన్ యొక్క గ్రంథమును నేను పంచుకోవచ్చా?

**జాష్ ఆర్నెట్ చేత**

రచయత అమెరికా, వాషింగ్‌టన్‌లో నివసించును.

ఉన్నత పాఠశాల యొక్క నా మొదటి సంవత్సరమందు, నా సెమినరీ ఉపాధ్యాయుడు సభ్యులు కాని స్నేహితులకు మోర్మన్ యొక్క గ్రంథ ప్రతులను ఇవ్వమని నా తరగతిని ఆహ్వానించాడు. నేను చాలా బిడియస్తుడను అయినప్పటికిని, నేను ఆహ్వానమును అంగీకరించాను.

ధైర్యము కూడగట్టుకొనుటకు నాకు రెండు రోజులు పట్టింది, కాని చివరకు నేను మధ్యాహ్న భోజన సమయమందు గ్రంథమును నా స్నేహితురాలు బ్రిట్నీకి

ఇచ్చాను మరియు క్లుప్తమైన సాక్ష్యమును చెప్పాను. బ్రిట్నీ గ్రంథము కొరకు నాకు కృతజ్ఞత తెలిపింది.

ఆ పాఠశాల సంవత్సరము ముగింపులో, బ్రిట్నీ వేరే ప్రాంతానికి మారింది, కాని మేము ఉత్తరాలను వ్రాసుకున్నాము. ఆమె తన క్రొత్త పాఠశాల గురించి, తన స్నేహితులందరూ దాదాపు సంఘ సభ్యులని నాకు చెప్పింది, కాని ఆమె ఎన్నడూ నాతో ఆత్మీయమైన దేనిని పంచుకొనలేదు.

నా మిషను కొరకు నేను వెళ్ళకముందు అది మారింది. తాను పెద్ద వార్తను కలిగియున్నానని తెలియజేస్తూ నాకొక సందేశము వచ్చింది: ఆమె బాప్తీస్మము తీసుకోబోవుచున్నది, మరియు తన స్నేహితురాలిగా ఉన్నందుకు మరియు మంచి మాదిరిగా ఉన్నందుకు ఆమె నాకు ధన్యవాదములు తెలిపింది.

మిషనరీ అనుభవములేని బిడియముగల 15 సంవత్సరాల బాలుని దేవుడు తీసుకొని దానిని అంగీకరిస్తారని ఆయన ఎరిగిన ఒకరితో సువార్తను పంచుకొనుటకు అతడిని నడిపించారు. ఆత్మను వినుట ద్వారా, పునఃస్థాపించబడిన సువార్త గురించి నేర్చుకొనుటకు వేచియున్న మన చుట్టూ ఉన్న జనులను మనమందరము కనుగొనగలము. ప్రభువు వద్దకు ఒక వ్యక్తిని తెచ్చుటకు మనము సహాయపడిన యెడల, “(మన) తండ్రి యొక్క రాజ్యములో అతడు (లేక ఆమెతో) (మన) సంతోషము ఎంత గొప్పదగును!” (సి మరియు ని 18:15).

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, December 2013* యొక్క అనువాదము. Telugu. 10672 421

# యేసు క్రీస్తు యొక్క దైవిక మిషను: అద్వితీయ కుమారుడు

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువుము, మరియు మీరు దర్శించు సహోదరిలతో తగిన విధంగా దీనిని చర్చించుము. మీ సహోదరిలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు* reliefsociety.lds.org *వెళ్ళుము.*

రక్షకుని మిషను యొక్క దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల పరంపరలో ఇది భాగము.

మన రక్షకుడైన యేసు క్రీస్తు, అద్వితీయ కుమారునిగా పిలవబడినారు ఎందుకనగా మర్త్య తల్లికి మరియు అమర్త్యత్వ తండ్రికి పుట్టిన భూమిమీద ఏకైక వ్యక్తి ఆయన. ఆయన తన తండ్రియైన దేవుని నుండి దైవిక శక్తులను వారసత్వముగా పొందారు. తన తల్లి మరియ నుండి, ఆయన మర్త్యత్వమును వారసత్వంగా పొందారు మరియు ఆకలి, దప్పిక, అలసట, నొప్పి, మరియు మరణమునకు లోబడ్డారు.[1]

యేసు క్రీస్తు తండ్రి యొక్క అద్వితీయ కుమారుడు గనుక, ఆయన తన ప్రాణమును ఇచ్చివేసి మరలా తీసుకొనగలిగారు. "క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తఃము ద్వారా," మనము "పునరుత్థానమును పొందుతాము" (యాకోబు 4:11) అని లేఖనములు బోధించును. మనము "నమ్మిన యెడల" అందరూ "నిత్యజీవమునకు అమర్త్యత్వములో లేచెదరు" (సి మరియు ని 29:43) అని కూడ మనము నేర్చుకున్నాము.

యేసు తండ్రి యొక్క అద్వితీయ కుమారునిగా ఉండుట అనగా అర్ధమేమిటో మనము ఎక్కువగా గ్రహించినప్పుడు, క్రీస్తు నందు మన విశ్వాసము వృద్ధి చెందును. పన్నెండుమంది అపొస్తలుల కోరము యొక్క ఎల్డర్ డి. టాడ్ క్రిస్టాఫర్‌సన్ అన్నారు, "యేసు క్రీస్తునందు విశ్వాసము వీటిని గూర్చి నమ్మకము మరియు అభయము: (1) దేవుని యొక్క అద్వితీయ కుమారునిగా ఆయన స్థాయి, (2) ఆయన అంతములేని ప్రాయశ్చిత్తఃము, మరియు (3) ఆయన వాస్తవ పునరుత్థానము."[2] ఆధునిక ప్రవక్తలు సాక్ష్యమిచ్చారు: "(యేసు క్రీస్తు) . . . శరీరమందు అద్వితీయ కుమారుడు, లోక రక్షకుడైయున్నాడు."[3]

### లేఖనముల నుండి

యోహాను 3:16; సిద్ధాంతము మరియు నిబంధనలు 20:21–24; మోషే 5:6–9

### మన చరిత్ర నుండి

క్రొత్త నిబంధనలో పేర్కొనబడిన మరియు పేర్కొనబడని స్త్రీలను గూర్చి మనము చదివాము, వారు యేసు క్రీస్తునందు విశ్వాసమును సాధన చేసారు, ఆయన బోధనలను నేర్చుకున్నారు మరియు జీవించారు, మరియు ఆయన పరిచర్య, అద్భుతములు, మరియు ఘనతను గూర్చి సాక్ష్యమిచ్చారు. ఈ స్త్రీలు మార్గదర్శకులైన శిష్యులుగా మరియు రక్షణ కార్యములో ముఖ్యమైన సాక్షులుగా మారారు.

ఉదాహరణకు, మార్త, ఇలా చెప్పినప్పుడు రక్షకుని దైవత్వమును గూర్చి బలమైన సాక్ష్యమును వహించెను, "అవును, ప్రభువా, నీవు లోకమునకు రావలసిన దేవుని కుమారుడవైన క్రీస్తువని నమ్ముచున్నానని, ఆయనతో చెప్పెను" (యోహాను 11:27).

రక్షకుని యొక్క దైవత్వమును గూర్చి ఆరంభ సాక్షులలో కొందరు, ఆయన తల్లి మరియ, మరియు ఆమె బంధువు ఎలీసబెతు. గాబ్రియేలు దూత మరియను దర్శించిన వెంటనే, ఆమె ఎలీసబెతును దర్శించింది. మరియ వందనవచనము వినగానే ఎలీసబెతు, "పరిశుద్ధాత్మతో నిండుకొనెను" (లూకా 1:41) మరియు మరియ దేవుని కుమారునికి తల్లి అగునని సాక్ష్యము చెప్పెను.

#### వివరణలు

1. సువార్త సూత్రములు చూడుము (2009), 52–53.
2. D. Todd Christofferson, "Building Faith in Christ," *Liahona*, Sept. 2012, 13.
3. "The Living Christ: The Testimony of the Apostles," *Liahona*, Apr. 2000, 2–3.

### *నేను ఏమి చేయగలను?*

**1.** యేసు క్రీస్తు యొక్క పాత్రలను గ్రహించుట నాకు ఎందుకు ముఖ్యమైనది?

**2.** నిబంధనలు రక్షకునియందు మన విశ్వాసమును ఏవిధంగా వృద్ధి చేస్తాయి?

© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది.
ఆంగ్ల ఆమోదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Visiting Teaching Message, December 2013 యొక్క అనువాదము, Telugu. 10672 421